# వైకుంఠపురం లో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ దంపతులు

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి దంపతులు సంగారెడ్డి పట్టణం లో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం వైకుంఠ పురం శ్రీ వెంకటేశ్వర దేవాలయం లో వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారి పల్లకి సేవలో భక్తులతో కలసి పాల్గొన్నారు . దేవాలయం అభివృద్ధికి, రాజగోపురం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు





# నృత్యానందా డాన్స్ అకాడమీ విద్యార్థుల నృత్యానికి ప్రశంసలు

**వస్తవ తెలంగాణ కంటోన్మెంట్ 31**/.రాష్ట్రపతి నిలయంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో వారంతపు కాలా సంధ్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి నృత్యానంద డాన్స్ అకాడమీ విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో వినసొంపైన సంగీతానికి కనువిందు చేసే రీతిలో పాటలకు తగ్గట్టు లయ బద్ధంగా నృత్య ప్రదర్శనలిస్తూ చిన్నారులు ఆకట్టుకున్నారు. ఏకదంతాయ వక్రతుండాయ నృత్యంతో మొదలైన చిన్నారుల నృత్యం భోషంబో, రామ చంద్రాయ జనక, గరుడ గమన, రామాయణ నృత్యాలు వీక్షకులను కనువిందు చేసాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనకు ముగ్ధులైన అతిథులు విద్యార్థులను మెమెంటో తో సత్కరించారు. నృత్యానంద డాన్స్ అకాడమీ



నిర్వాహకులు ఉమా మహేశ్వరి వారి శిష్యులను తన డాన్స్ అకాడమీ లో తర్ఫీదు చేయించి కూచిపూడి నాట్యానికి ఉన్న ప్రత్యేకతను తెలుపుతూ విద్యార్థుల్లో నృత్య కళ పట్ల ఆకర్షితులను చేయడంలో సఫలీకృతులయ్యారు. 8 ఏళ్ల బాలికల నుండి మొదలుకొని 18 సంవత్సరాల వయస్సు గల బాలికలకు నృత్యాలను తన డాన్స్ అకాడమీ లో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ శిక్షణ ఇస్తున్నారు. రోజు రోజుకు మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న ఈ తరుణంలో కూచిపూడి కళకు జీవంపోసే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దుతో నృత్యానంద డాన్స్ అకాడమీలో క్రమశిక్షణ గల నృత్య కళాకారులను తయారు చేస్తున్నారు. పాచ్యత్య దోరణిలో సోషల్ మీడియా జపం చేస్తున్న నేటి యువత మన భారతీయ నృత్య కళలను భావి తరాలకు పరిచయం చేసే విధంగా నాట్య కళలను సజీవంగా ఉంచుకునే ప్రయత్నం చేస్తున్న నృత్యానంద డాన్స్ అకాడమీ నిర్వాహకురాలు ఉమా మహేశ్వరుని కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు అభినందించారు.

# కుడలసంఘం 39వ శరణుమేళకు కుటుంబ సమేతంగా పాల్గొనాలి

**పూజ్య శ్రీ డాక్టర్ గంగా మాతాజీ.** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ విశ్వగురు బసవన్న గారి ఐక్య క్షేత్రం కూడల సంగంలో, జనవరి 12, 13,14, జరుగు 39వ శరణుమేళ కార్యక్రమనికి ఆహ్వానించడానికి విచ్చేసిన పూజ్య శ్రీ డాక్టర్ గంగా మాతాజీ . మాట్లాడుతూ కుడలసంగం లో జరిగే 39వ శరణుమేళ కార్యక్రమనికి కుటుంబ సమేతంగా పాల్గొని 3 రోజులు పాటు జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు అనంతరము సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ ప్రధాన కార్యదర్శి అని శెట్టి జయప్రకాష్, మాతాజీ ని ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి సుభాష్,జహీరాబాద్ తాలూకా అధ్యక్షులు ఆగూర్ శివరాజ్, యువజన నాయకులు అరుణ్ కుమార్, ఉదయ్ కౌలాస్,తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షులు. శంకర్



పాటిల్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు. డా శరణప్ప బలోడే, జిల్లా మహిళా నాయకురాలు పద్మజ వినయ నాగేష్ పాటిల్,



సర్పంచ్ సరిత పాటిల్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆరు గ్రామంలో హరిహర బృందావన క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి కాలభైరవ దేవాలయం లో ముక్కోటి ఏకాదశి వేడుకలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట



మండలం అరూరు గ్రామంలో హరిహర బృందావన క్షేత్రం శ్రీ వెంకటేశ్వర కాలభైరవ దేవాలయం తేది 30 12 2025 రోజు ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం. పురస్కరించుకొని భక్తులు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వేళల్లో పాల్గొని ఆ వెంకటేశ్వర స్వామి దర్శనం సంపూర్ణంగా చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు ఇక్కడికి చాలామంది భక్తులు వస్తుంటారు అనుకున్న కోరికలు నెరవేరుతుంటాయి కాబట్టి ఆ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడానికి అధిక సంఖ్యలో ఇక్కడికి వస్తున్నారు మరియు ఆలయం నిర్మాణం 8 సంవత్సరాలవుతుంది ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ మరియు భక్తులు ధాత లుఅండదండలతోనిర్వహిస్తుంటాంకార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులుగా శివగోని పెంటగౌడ్

**- సర్పంచ్ ల హక్కుల సాధనకై కృషి చేస్తా..పెంటగౌడ్**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచ్ ల సంఘం ఎన్నికలు మంగళవారం ఉదయం హైదరాబాద్, పంజగుట్ట లో జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులుగా మనోహరా బాద్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, లింగారెడ్డిపేట గ్రామ సర్పంచ్ శివగొని పెంటాగౌడ్ ను నియమిస్తూ కన్వీనర్ ఎస్.భీమన్న యాదవ్ ప్రకటించి నియామక పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర పంచాయతీ సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులు గా భాధ్యతలను సర్పంచ్ సంక్షేమమునకు క్రమశిక్షణతో నిభంధనలకు లోబడి పని చేస్తానని అన్నారు, పెంటాగౌడ్ తోపాటు రాష్ట్ర అధ్యక్షులుగా నాగర్ కర్నూల్ జిల్లా కొడంగల్ నియోజక వర్గం కు చెందిన కే.ఆశాదీపు రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంటాగౌడ్ మాట్లాడుతూ సర్పంచ్ ల హక్కుల సాధనకై నిరంతరం కృషి చేస్తానని అన్నారు, స్థానిక ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన 2134 గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం ప్రకటించిన నజరానాను తక్షణమే విడుదల చేయలి అని అన్నారు. గ్రామ పంచాయితిలలో వీధి దీపాలు, మంచినీటి పథకములకు విద్యుత్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలనీ అన్నారు. సర్పంచ్ లకు గౌరవ వేతనం రూ.6 వేల నుండి రూ.20 వేలకు పెంచాలని కోరారు. ఖాళీ వున్న గ్రామ పంచాయితీలలో కార్యదర్శులను నియమిచాలన్నారు. పనిచేసే కారోబార్, పారిశుధ్య కార్మికులు మరియు ఇతర సిబ్బందికి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలన్నారు. సర్పంచ్ గా ఎన్నికై ఎన్నో ఆశలతో, ఆశయాలతో, ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో ప్రజాభిమానం పొందాలన్న మా ఆశ ప్రతి ఒక్కరికి నిరాశగానే వున్నది. మనల్ని నమ్మి మనకు ఓటేసిన ప్రజలకు వారికిచ్చిన వాగ్దానాలు నేరవేర్చడానికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. తన కు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు గా నియామకం కావడానికి సహకరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ప్రమాద నివారణ చర్యలు చేపట్టండి

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి**
**- కాంగ్రెస్ యువ నాయకులు సందీప్**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ యువ నాయకులు సందీప్ వినతి పత్రం సమర్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న స్థితిలో ఉండటంతో పాటు ఎక్కువ ఒంపులు ఉండడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వినతిలో పేర్కొన్నారు. ఈ సమస్యపై మంగళవారం మున్సిపల్ కమిషనర్ దశరథ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే రోడ్డు మరమ్మతులు, అవసరమైన నివారణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసిదాస్, నాయకులు మోసిన్, సల్మాన్ పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన గురువుగారికి సన్మానం చేసిన విద్యార్థులు




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఉద్యోగ విరమణ పొందిన రవీంద్రనాథ్ గురువుకు ఘన సన్మానం విద్యారంగానికి చేసిన సేవలు పుస్తక జ్ఞానంతో పాటు నిజజీవిత పాటలు నేర్పుతూ మనల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన గురువుగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు ఎంతోమంది విద్యార్థులను జీవితాలను దిశా నిర్దేశం గా చేసిన మహనీయులు తన విద్య సేవలో చిరస్థాయిగా నిలిచిన ఆదర్శ గురువు గారికి హృదయపూర్వక ఆనందంతో దీర్ఘాయుష్ పొందాలని కోరుకుంటూ సన్మానం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పట్నం సురేష్ కూచని సతీష్ జొన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్ ఎన్నికలు నిర్వహించాలని మాజీ బోర్డు సభ్యులువినతి



**వస్తవ తెలంగాణ డైలీ న్యూస్ 31/.సికింద్రాబాద్** కంటోన్మెంట్ బోర్డు సభ్యులు కుమారి నళిని కిరణ్ గారు, శ్రీ కె. పండు యాదవ్ గారు, శ్రీ పి. శ్యామ్ కుమార్ గారు, శ్రీ జె. లోకనాథ్ గారులతో కలిసి, రక్షణ మంత్రిత్వ శాఖ (ల్యాండ్ వర్క్స్) సంయుక్త కార్యదర్శి శ్రీ రాకేష్ మిట్టల్ జీకి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలను వెంటనే నిర్వహించాలంటూ వినతిపత్రం అందజేశారు. 2020 నుంచి కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడం వల్ల ప్రజలకు ప్రజాస్వామ్య ప్రతినిధిత్వం లేకుండా ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వంనుంచి రావాల్సిన సుమారు రూ. 1,000 కోట్ల పెండింగ్ సర్వీస్ ఛార్జీలను వెంటనే విడుదల చేయాలని కూడా కోరారు.

# అందరు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్ధనలు. జంపన ప్రతాప్




**వస్తవ తెలంగాణ కంటోన్మెంట్ డైలీ న్యూస్ 31**/.కంటోన్మెంట్ ప్రజలు ఆయురారగ్యాలతో సుఖ శాంతులతో ఉండాలని వివిధ ఆలయల్లో కొలువై ఉన్న భగవంతుణ్ణి ప్రార్ధించినట్లు ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డుల వైస్ చైర్మెన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి జంపన ప్రతాప్ తమిళనాడు లోని ప్రసిద్ధిచెందిన అరుణాచలం. శ్రీరంగపట్నం. జంబూకేశ్వర్. చిదంబరం. కంచికామాక్షి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ప్రజలు అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఉండాలని దేవుళ్లను ప్రార్ధించినట్లు తెలిపారు.

